

ఐటీఐలో ప్రవేశాల కోసం వాక్ఇన్ అడ్మిషన్స్

ఉట్నూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థలో ప్రవేశం కోసం వాక్ఇన్ అడ్మిషన్స్ ఈనెల 30లోగా ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనందున 30వరకు మధ్యాహ్నం 3 గంటల వరకు ఐటీఐలో రిపోర్టు చేయాలన్నారు. ఇది వరకే ప్రవేశాలు పొందిన వారు అర్హులు కారన్నారు. 8, 9వ తరగతులు ఉత్తీర్ణులై వారు ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్లై చేయాలని, ఇతర వివరాలకు 9491460060లో సంప్రదించాలని పేర్కొన్నారు.

- జిల్లాలో రాజకీయ నేతల మధ్య ముదురుతున్న వివాదం
- బోథ్‌లో వేర్వేరుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల జాబితాలు
- ఆదిలాబాద్‌లోనూ కాంగ్రెస్‌కు దీటుగా బీజేపీ కమిటీలు
- పోటాపోటీ కమిటీలతో తలలు పట్టుకుంటున్న అధికారులు
- ఇన్‌చార్జి మంత్రి సీతక్క ఆమోదం కోసం సిద్ధంగా జాబితాలు

ఇందిరమ్మ కమిటీలపై.. రగడ



ఆదిలాబాద్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇందిరమ్మ కమిటీలపై రాజకీయ రగడ కనిపిస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వివాదం రేపుతోంది. అర్హులైన నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలను వేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గ్రామ, వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు ఎవరికి వారే ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేయడంపై కొత్త వివాదం తెరపైకి వస్తోంది. ఇప్పటికే నేతలు అధికారులకు జాబితాలను అందించారు. దీంతో ఎవరి జాబితాను ఫైనల్ చేయాలో.. తెలియక అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ వివాదాన్ని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు తాము ఇచ్చిన జాబితాలకే ఆమోదం వేయాలని అధికారులను ఆదేశిస్తూ ఒత్తిడి చేస్తున్నారు. ఇందిరమ్మ కమిటీలపై పైచేయి సాధించేందుకు ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా ఒకటి, రెండు రోజుల్లో జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్కతో మాట్లాడి సంబంధిత ఇందిరమ్మ కమిటీల జాబితాలను ఫైనల్ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.

పోటాపోటీగా కమిటీలు

బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు పోటాపోటీగా ఇందిరమ్మ కమిటీల జాబితాలను సిద్ధం చేసి అధికారులకు అందించారు. దీంతో ఈ నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆదేశాలతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయగా నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ ఆదేశాలతో కాంగ్రెస్ కార్యకర్తలు కమిటీలను ఏర్పాటు చేసి అధికారులకు అందజేశారు. ఇలా నియోజకవర్గంలోనే 9మండలాల్లోని గ్రామాల్లో రెండు జాబితాలను సిద్ధం చేసిన అధికారులు జిల్లా కలెక్టర్‌కు అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు ఎందుకు ఉండకూడదో చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇలా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో పోటాపోటీగా పోస్టులు పెడుతూ తీవ్ర విమర్శలకు దిగుతున్నారు. కమిటీలపై అధికార, ప్రతిపక్షాలు పట్టుతో కనిపించడంతో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు.

అధికార పార్టీకి దీటుగా..

ఆదిలాబాద్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా బీజేపీ ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలోని 102 గ్రామాలతో పాటు ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల్లో ప్రత్యేకంగా బీజేపీ కమిటీలను వేసి జాబితాను అధికారులకు అందించారు. ఎమ్మెల్యే పాయల శంకర్ ఆదేశాలతో కార్యకర్తలు కమిటీలను వేసినట్లు తెలుస్తుంది. అయితే మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మూడో కమిటీ కూడా ఏర్పడినట్లు తెలుస్తుంది. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తమ కౌన్సిలర్లతో కాంగ్రెస్, బీజేపీలకు పోటీగా బీఆర్ఎస్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. అయితే పార్టీల వారీగా జాబితాలను సిద్ధం చేస్తున్న అధికారులు.. జిల్లా ఉన్నతాధికారులకు అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఏకాభిప్రాయం దిశగా ప్రయత్నాలు చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పర్యటించి పార్టీలకతీతంగా కమిటీలను ఏర్పాటు చేయాల్సిన అధికారులు.. నేతలు ఇచ్చిన జాబితాలను సిద్ధం చేస్తూ.. ప్రభుత్వానికి పంపించే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీ అన్నట్లుగా కనిపిస్తోంది.

ఆమోదం దేనికో..?

జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసినా.. చివరకు ఏ జాబితాకు ఆమోదం దక్కుతుందోనన్న ఆసక్తి కనిపిస్తోంది. దీనిపై అధికార, ప్రతిపక్షాలు పోటాపోటీగా విమర్శలకు దిగుతున్నాయి. బోథ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఆదిలాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు గెలవడంతో అధికార పార్టీకి కొంత ఇబ్బందికరంగా మారింది. ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థులనే నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా ప్రభుత్వం నియమించింది. దీంతో వారుకూడా ఎమ్మెల్యేలకు దీటుగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామ, వార్డుల వారీగా కమిటీల జాబితాలు సిద్ధం కావడంతో ఆమోదం కోసం అన్ని పార్టీలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో పెద్దగా ఇబ్బందులు లేకపోయినా.. చాలా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలపై అధికార ప్రతిపక్షాల మధ్య తీవ్రమైన పోటీ కనిపిస్తోంది. ఎందుకంటే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, లబ్ధిదారుల ఎంపికలో ఈ కమిటీలే క్రియాశీలకం కావడంతో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు ముందుచూపుతో జాగ్రత్త పడుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత పట్టు సాధించేందుకు నేతలంతా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

కమిటీల వివాదంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

: జితేందర్‌రెడ్డి, జడ్పీ సీఈవో, ఆదిలాబాద్



జిల్లాలోని ఇందిరమ్మ కమిటీల వివాదంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల డం జరిగింది. ఒకటి, రెండు రోజుల్లో చర్చించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బోథ్ నియోజకవర్గంలోని 9మండలాల్లో రెండు జాబితాలు, ఆదిలాబాద్ నియోజకవర్గంలో 102 గ్రామాలలో రెండు జాబితాలు వచ్చాయి. ప్రస్తుతం రెండు జాబితాలను సిద్ధం చేయడం జరిగింది. ఇన్‌చార్జీ మంత్రి ఆమోదంతో గ్రామ, వార్డు స్థాయిలో కమిటీలను ప్రకటిస్తాం.

సంక్షిప్త సమాచారం

వాడూర్‌లో అవగాహన సదస్సు

భీంపూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడూర్ గ్రామంలో శనివారం టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధికారులు శ్రీనివాస్, మధు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణాల కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలన్నారు. మద్యం మత్తులో ప్రయాణాలు చేయడవద్దని కోరారు. ఈ సదస్సులో గ్రామస్థులు రాకేష్‌రెడ్డి, ప్రమోద్ రెడ్డి, వెంకట్, అశోక్‌లు పాల్గొన్నారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ

నేరడిగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో శనివారం డిప్యూటీ ఈఈటీ డబ్ల్యూ హెచ్ సతీష్, ఏఈ శేఖర్‌లు నూతన బాధ్యతలు చేపట్టారు. కాగా గిరిజన లంబాడా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్‌జాదవ్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేసే విధంగా కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, ఐటీడీఏ ద్వారా గిరిజన తండాలు గూడాలలో నిధులు మజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు.

బాధిత రైతులను ఆదుకోవాలి

నార్నూర్, అక్టోబరు19 (ఆంధ్రజ్యోతి) ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి అని బీజేపీ రాష్ట్ర నాయకులు రెడ్డి నాయక్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం నుంచి ఈసారి వర్షాలు బాగా ఉన్నాయని, చేతికి వచ్చిన పంట రైతులకు అందేలా లేదన్నారు. చాలాచోట్ల పంటపొలాల్లో పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి రూ.50వేల పంట నష్ట పరిహారాన్ని అందజేయాలని కోరారు. వారి వెంట నాయకులు గణేష్ యశ్వంత్‌రావు, బిక్కు తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారంగా భోజనం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌లోని హిందీ మీడియం ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖయర్ అహ్మద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులపై సిబ్బందిని అడిగి తెలుసుకొని ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని కమిషనర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- కుమరం భీం స్ఫూర్తితోనే ఎమ్మెల్యే అయ్యాను : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- తాటిగూడలో విగ్రహావిష్కరణలో పాల్గొన్న భీం మనవడు సోనేరావు

ఉట్నూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అన్నారు. ఉట్నూర్ మండలంలోని తాటిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన కొమురంభీం విగ్రహాన్ని ఎమ్మెల్యే బొజ్జు పటేల్, భీం మనువడు సోనేరావుల చేతుల మీదుగా శనివారం ఘనంగా ఆవిష్కరించారు. అంతకుముందు మండలంలోని ఘన్‌పూర్ గ్రామం నుంచి శివనూర్ వెళ్లే ఘాట్‌రోడ్డు పనులకు రూ.3కోట్ల 45లక్షల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమ్రంభీం పోరాట స్ఫూర్తితోనే తాను ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. కల్లూరుగూడ గ్రామంలో భీం వర్ధంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాంపాలనకు వ్యతిరేకంగా కుమ్రంభీం చేసిన పోరాటం స్ఫూర్తినిస్తుందన్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోందని, తాను ఎమ్మెల్యే ఆయిన తర్వాత కల్లూరుగూడ గ్రామానికి రూ.8కోట్ల వ్యయంతో రోడ్డు మంజూరు చేశానని తెలిపారు. మత్తడిగ్రామం నుంచి చప్రాల వరకు రూ.5కోట్ల 36లక్షలతో అభివృద్ధి పనులను త్వరలో శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పర్చడమే తన లక్ష్యమన్నారు. ఇందులో దుర్గుపటేల్, మాజీ ఎంపీపీ జైవంత్‌రావు, ఏపీవో మేస్రం మనోమార్, మరుసకూల తిరుపతి, ఖయ్యుమ్, ఎస్‌పీరెడ్డి, దశమంతరావు, మండాడి చంద్రబాన్, లాజర్, జయవంతరావు, జగదీశ్‌జాదవ్, తదితరులు పాల్గొన్నారు.



తాటిగూడలో భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు, సోనేరావు



నేరడిగొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

గంగపుత్రుల అభివృద్ధికి పెద్దపీట

మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాయితీతో చేప పిల్లలను అందజేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గోపయ్య చెరువులో చేప పిల్లలను నీటిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రులను పట్టించుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బింగి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

వెడ్మ రాము వర్ధంతిని జయప్రదం చేయండి

ఉట్నూర్(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ అమరవీరుడు వెడ్మరాము 37వ జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధంతి నిర్వహణ కమిటీ, బిరుదు గోండు తోటి సేవా సంఘం సభ్యులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26న ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని ఎదులాపాడ్ గ్రామంలో నిర్వహించే వర్ధంతికి జిల్లా నలుమూలల నుంచి ఆదివాసీలు, మేధావులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్కారంమాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, ఆదివాసీ బిరదు గొండు తోటిసేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కుమరం భీంకు ఘన నివాళ్లు

నేరడిగొండ(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కుమురంభీం వర్ధంతి పురస్కరించుకుని స్థానిక కుమురంభీం వంశస్తులు శనివారం ర్యాలీ చేపట్టారు. ఆ తర్వాత జెండా ఆవిష్కరణ చేసి కుమురంకేశవ్ ఘన నివాళులు అర్పించారు. భీం జల్‌జంగల్ జమీన్ నినాదంతో ఉద్యమం చేశారని, ఆదివాసీల మనుగడ కోసం ఉద్యమం చేశారని ఆయన పేర్కొన్నారు. ఇందులో రాయిసెంటర్ సార్మెడి ఆత్రం గంగారాం, ఉప సార్మెడి (నాయక్ పోడ్ మండల అధ్యక్షుడు) పెరుమాండ్ల గంగాధర్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు తొడసం శంకర్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు జుగ్నక్‌సంబన్న, వివిధ గ్రామాల పటేళ్లు, దేవరీలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులున్నారు.



ఉదయం వేళ పచ్చని ప్రకృతి అందాలిలా..

ఫొటో న్యూస్



రాత్రివేళలో విద్యుత్ కాంతుల మధ్య ఇలా..

పగలు ప్రకృతి పరవశం.. రాత్రి హృదయ రమనీయం!!

ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు ఆదిలాబాద్ జిల్లా. పరవశించే సహజ సిద్ధమైన అందాలను హరిత తోరణంలా కప్పుకొని ఉన్న పచ్చని కొండ ప్రాంతాలు మదికి ఉల్లాసాన్ని, హృదయానికి ఉత్సాహాన్ని కలిగిస్తాయి. అది నిశిధి రాత్రి వేళ అయినా, పగలు అయినా ప్రకృతి అందాలతో కనువిందు చేస్తాయి. అలాంటి దృశ్యాలే ఇవీ.. ఆదిలాబాద్-నిర్మల్ సరిహద్దుల్లోని సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉదయ కాలపు వేళల్లో వెచ్చదనాన్ని... అంతేకాకుండా రాత్రి వేళల్లో చల్లదనాన్ని కలగలిపి పచ్చని అందాల తివాచీ పరుచు కున్నట్లు కనిపిస్తున్న దృశ్యాలను శనివారం 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో బంధించిందిలా..!!

(- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్)



పోస్టర్లను విడుదల చేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా

దండారి ఫొటోగ్రఫీ పోస్టర్ల విడుదల

ఉట్నూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆదివాసీల సంస్కృతిని ప్రతిభింభించే దండారి ఉత్సవాన్ని పురస్కరించుకొని బోలిచేతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండారి ఫొటో ప్రాజెక్టు పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లాలోని యువత దండారి ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుపొందాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బోలిచేతో ఫౌండేషన్ బోర్డు మెంబర్స్ ఆత్రం మోతిరాం, సిడాం కిరణ్, సిడాం వరప్రసాద్, కోలాం సేవా సంఘం నాయకులు టేకం వసంత్‌రావు, ముకుంద్‌రావ్ పటేల్, తదితరులున్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం సందర్శించి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఓటింగ్ మిషన్ల సంఖ్య, వాటి స్థితిగతులను పరిశీలించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వెంట అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, పార్టీల నాయకులు బండి దత్తాత్రి, వేదవ్యాస్, ప్రశాంత్ ఉన్నారు.

చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే చట్టాల పట్ల అవగాహన పెంచుకొని తగిన విధంగా రక్షణ పొందాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సౌజన్య విద్యార్థినులకు సూచించారు. శనివారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వారికి బాలికల సంరక్షణకు రూపొందించిన చట్టాలు, అఘాయిత్యాలకు పాల్పడిన సందర్భంలో నేరస్తులకు వేసే శిక్షలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

బాల మేధావి.. భళా!!

- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం సాధించిన సాయి లోహిత్
- నాలుగున్నర ఏళ్ల ప్రాయంలోనే గోల్డ్ మెడల్ కైవసం

7



వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆరు క్వింటాళ్ల సోయా కొనుగోలు చేయడంతో జిల్లా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్‌కు రైతులు తరఫున నుంచి ఇటీవల వివరించారు. దీంతో మంత్రి 6 క్వింటాలు కాకుండా పది క్వింటాలు సోయా కొనుగోలు చేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రిని ఎమ్మెల్యే పాయల శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

సోయా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

నార్నూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, కేంద్రాల్లో విక్రయించి మద్దతుధర పొందాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కోరారు. శనివారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. యార్డులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చూడాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. శ్రమించి దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే అందరం బాగుంటామన్నారు. నార్నూర్, గాదిగూడ రెండు మండలాలు కలిపి ప్రత్యేక నార్నూర్ వ్యవసాయ మార్కెట్ యార్డుకి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తనవంతు కృషి చేస్తాను అన్నారు. ఇందులో మాజీ ఎంపీపీ కనకమొత్తుబాయి, మాజీ సర్పంచ్ బి. గజానంద్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేస్రం హన్మంతురావు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు న్యానోబాపుష్కర్, జేపీసీ మాజీ చైర్మన్ ఉత్తంరాథోడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యమకారుడినే మండలికి పంపండి'

గుడిహత్నూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): వచ్చే సంవత్సరం మార్చిలో జరిగే ఆదిలాబాద్-కరీంనగర్-మెదక్-నిజామాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో సీపీఎస్ ఉద్యమకారుడునైన తనను గెలిపించి మండలికి పంపాలని సీపీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు అధ్యాపకులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సుధాకర్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : ఆడే గజేందర్

నేరడిగొండ, అక్టోబరు19 (ఆంధ్రజ్యోతి) నేరడిగొండ ప్రాథమిక విద్యాభివృద్ధికి కృషి చేస్తామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ అన్నారు. శనివారం నేరడిగొండ మండలంలోని రోల్‌మామడ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి ప్రైమరీ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలు ఆయన విన్నవించారు. మాకు కనీసం కూర్చొనికి బెంచీలు లేవని విన్నవించు కున్నారు. వెంటనే స్పందిస్తూ వారం రోజుల్లోగా తన సొంత డబ్బులతో 10 బెంచీలు పాఠశాలకు పంపిస్తా అని హామీ ఇవ్వడం రిగింది. ఆయన వెంట బోథ్ వ్యవసాయ అధ్యక్షుడు బొడ్డుగంగారెడ్డి, బోథ్ వ్యవసాయ శాఖ ఉపాధ్యక్షుడు ఆడే వసంతరావు, బ్లాక్ అధ్యక్షులు ప్రఫుల్‌చందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి,సీనియర్ నాయకులు ఏలేటిరాజశేఖర్‌రెడ్డి, తొడసం శంకర్, యాదవ రావు, కపిల్, షేక్, అబూద్, గాజుల పోతన్న, తదితరులు పాల్గొన్నారు.



ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఆడే గజేందర్



కలెక్టరేట్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



శ్రీరాముడి చిత్రపటానికి పూజలు చేస్తున్న హిందూ సంఘాలు

ఆలయాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

● విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంశర్మ ● కలెక్టరేట్ ఎదుట నల్ల రిబ్బన్లతో నిరసన ● కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వ సత్వర చర్యలు చేపట్టాలని విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం శర్మ డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు, ఇటీవల సికింద్రాబాద్‌లో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భజరంగ్‌దళ్, విశ్వహిందు పరిషత్, హిందూ వాహిని ప్రతినిదులు కలెక్టరేట్ ఎదుట నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షాకు వినతి పత్రం అందించారు. అంతకుముందు స్థానిక శ్రీరామ చంద్ర గోపాలకృష్ణ మఠంలో హనుమాన్ చాలీసా పారాయణం గావించి మోటర్ బైక్ ర్యాలీ ద్వారా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ దేవాలయాల పరిరక్షణలో విఫలం చెందిందని విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం శర్మ అన్నారు. సికింద్రాబాద్‌లో అమ్మవారి విగ్రహాని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, హిందు దేవాలయాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ బండారి సంతోష్, పట్టణాధ్యక్షులు సంతోష్ ఠాకూర్, హిందూ వాహిని ప్రతినిధి స్వప్న, పీహెచ్‌పీ పట్టణాధ్యక్షులు దిలీప్ వైద్య, మండలాధ్యక్షులు నారాయణ, నవీన్, దశరథ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

● ఆదిలాబాద్‌లో హిందూ సంఘాల నిరసన

ఆదిలాబాద్ రూరల్(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలంటూ హిందూ సంఘాలు నిరసన చేపట్టాయి. ఆదిలాబాద్‌లోని శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం వద్ద శనివారం మఠాధిపతి యోగనంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో శ్రీరాముని చిత్రపటానికి పూజలు చేసి, నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు బండారి సంతోష్, హన్మాండ్లు, శ్రీరాం శర్మ, తదితరులున్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

జైనథ్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు రైతులకు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం మండలంలోని సాత్నాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు బంధు రైతు భరోసా అమలు ఎటు పోయిందని? ప్రశ్నించారు. ఈ నెల 24వ తేదీ కేటీఆర్ ఆదిలాబాద్ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ ఇందులో మాజీ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి నారాయణ, మాజీ జడ్పీటీసీ పి.దేవన్న, మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు లింగారెడ్డి, ఆర్.రమేష్, రైతులు పాల్గొన్నారు.

● మోసపూరిత హామీలతో అధికారంలోకి..

ఆదిలాబాద్ రూరల్(ఆంధ్రజ్యోతి): మోసపూరిత హామీలతో రాష్ట్రంలో 420 నాయకుల ప్రభుత్వం ఏర్పడిందని, తద్వారా తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు యావత్తు తెలంగాణ ప్రజానీకానికి రైతు వ్యతిరేక దినంగా గుర్తుండిపోతుందని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల అంకాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమవేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గంద్రత్ రమేష్, మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, జగదీష్, పరమేశ్వర్, రమణ, గంగయ్య, జంగుబాపు, సిడాం లక్ష్మణ్, వసంత్, దేవ్‌దాస్, కడప మాధవ్‌రావ్, బట్టు సతీష్, కోస రవి, భీంరావ్, సిడాం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికీ నల్లా నీళ్లు వచ్చేలా చూడాలి

తాంసి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్ల నీళ్ళు సరఫరా అయ్యేలా చూడాలని సీపీవో వెంకటరమణ అన్నారు. గత నాలుగు రోజుల నుంచి తాంసి మండల కేంద్రంలో మిషన్ భగీరథ పని తీరుపై అవగాహన, శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి హాజరైన సీపీవో వెంకటరమణ మాట్లాడారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌రెడ్డి, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

తలమడుగు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుచిలాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో పోటీలో 14 సంవత్సరంలోకి బాలికల జట్టు ఎంపికలో 12 మంది విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికయ్యారని ఎంఈవో వెంకట్రావ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీలో కుచిలాపూర్ పాఠశాలలో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.

'ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం'

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని పలు వార్డులలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలుస్తూ ఈ నెల 24న నిర్వహించే కేటీఆర్ సభ కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు.

క్యాన్సర్ రోగుల కోసం కేర్ సెంటర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతూ చివరి దశలో ఉన్న వారికి సాంత్వన కలిగించేలా హాస్పైస్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్ ఎంతో ఉపయుక్తమైన సేవలు అందిస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. హాస్పైట్ అండ్ పాలియేటివ్ కేర్ డేను పురస్కరించుకుని రిమ్స్‌లోని పాలియేటివ్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులకు రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్‌తో కలిసి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీధర్, ఎస్ఎస్ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, ఫిజియోథెరపిస్ట్ సునీత పాల్గొన్నారు.

మండలానికి చేరిన బతుకమ్మ చీరలు

తలమడుగు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వసుంధర మండల మహిళా సమాఖ్య కార్యాలయానికి శనివారం బతుకమ్మ చీరలు వచ్చాయని ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని మహిళలకు 11758 గాను స్వయం సహాయక సంఘాల సభ్యులకు 8004 గాను 18 సంవత్సరాలు నిండిన ఆదివాసి గిరిజన మహిళలకు బతుకమ్మ కానుకగా, దీపావళి పండుగకు 3754 ప్రభుత్వం రెండేసి చీరలు పంపిణీ చేయనుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే మహిళా సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. రంగురంగుల చీరలు వచ్చాయని మహిళల సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

● కజ్జర్లలో ఘనంగా బతుకమ్మ నిమజ్జనం

తలమడుగు(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయ పండుగలో మహిళలు ఇష్టపడి జరుపుకునే బతుకమ్మ పండుగ మండలంలోని కజ్జర్లలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మను ముస్తాబు చేసి బాధ్యతలతో స్థానిక వాగులో నిమజ్జనం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు అమెరికాలో ఉన్నప్పటికీ.. బతుకమ్మ పండుగ నిమజ్జనానికి అమెరికా నుంచి వచ్చామని మహిళలు ఈ సందర్భంగా తెలిపారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

బజార్‌హత్నూర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పశుపోశకులు, రైతులు పశువులకు తప్పనిసరి గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాదికారి పర్వేజ్ అహ్మద్ అన్నారు. శనివారం మండలం పరిధిలోని గోకొండా, ఏసాపూర్ గ్రామాలలోని పశువులకు గాలికుంటూ టీకాలు వేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడారు. ఇందులో పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వసతులను సద్వినియోగం చేసుకోవాలి

బోథ్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కల్పించే వసతులను సద్వినియోగం చేసుకుని విద్యను అభ్యసించాలని కౌటా(బి) గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కౌటా(బి) బీసీ బాలుర వాసవి పురంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ.. ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్లలో పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కృష్ణపల్లి శ్యామ్‌సుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్‌రెడ్డి, ఏబీఎస్ మాధవ్, వెలుగు సీసీతో పాటు పాస్టర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్

ఇచ్చోడ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని జల్దా గ్రామానికి చెందిన జాదవ్ భీంలాల్ అనే వ్యక్తి అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్నందున శనివారం రిమాండ్‌కు తరలించినట్లుగ ఎక్సైజ్ సీఐ జల్పికర్ అహ్మద్ తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని జల్దా గ్రామానికి చెందిన వ్యక్తి పలుమార్లు గుడుంబ విక్రయించడంతో రెవెన్యూ కార్యాలయంలో బైండొవర్ చేయడం జరిగింది. లక్షరూపాయల జరిమాన విదించినప్పటికి సకాలంలో చెల్లించక పోవడంతో శనివారం భీంలాల్‌ను అదుపులోకి తీసుకుని ఒక ఏడాది రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

సీఎంను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ శనివారం మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.



సీఎంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం

తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకకౌంటర్



ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేకకౌంటర్

ఖానాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకునేందుకు గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్ల సౌకర్యార్థం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రత్యేకకౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివరాజ్ మాట్లాడుతూ... 2021 నవంబరు ఒకటో తేదీకి ముందు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుకు అర్హులవుతారన్నారు. నిర్ణీతవ్యవధిలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తు అప్లికేషన్‌తో పాటు ఆధార్‌కార్డు, ఎపిక్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డిగ్రీ మెమో ఒరిజినల్‌తో పాటు గెజిటెడ్ అధికారి సంతకంతో జిరాక్స్ ప్రతిని తీసుకుని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలన్నారు. నవంబరు ఆరవతేదీ లోపు ఈ ప్రత్యేకకౌంటర్‌లో ఆయా ధ్రువపత్రాలను అందజేసిన అభ్యర్థులే ఓటు హక్కు పొందుతారన్నారు. ఈ అవకాశాన్ని గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోరే అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కవి వెంకట్‌కు

సిరిమాను సాహితీ అంతర్జాతీయ ప్రశంస

ముథోల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిరిమాను కవితోత్సవాల సందర్భంగా వాట్సాప్ వేదిక ద్వారా 17, 18, 19వ తేదీల్లో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సిరిమాను కవితోత్సవాలలో పద్యకవి బి. వెంకట్‌కు ప్రసంసాపత్రాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళారత్నం పొట్లూరి హరికృష్ణ, నిర్వాహకులు లహరి, ఉమామహేశ్వరిలు ప్రశంసను అందుకున్నారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత, రైతుల కల్పవల్లి పైడిమాంబ వైభవ సంస్కృతిని తనదైన కవిత్వంలో చాలా సుందరంగా ఆవిష్కరించారు. కవిపీఠం వాట్సాప్ సమూహంలో దాదాపుగా ప్రపంచ స్థాయిలో 500లకు పైగా కవులు, రచయితలు కవితలను పంపారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత పైడితల్లి కథను కవిత్వ రూపంలో సుందరంగా ఆవిష్కరించారు. తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల హన్మంతు, కవితయాత్ర జాతీ య వ్యవస్థాపక అధ్యక్షులు కారం శంకర్, నిర్మల భారతి సాహిత్య సాంస్కృతిక కళా

హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

• సీఎం తక్షణమే స్పందించి దాడికి కారకులను కఠినంగా శిక్షించాలి

● విశ్వహిందూ పరిషత్ డిమాండ్ ● ఖానాపూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ



భైంసాలో ఏఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఖానాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వరుసగా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరి కట్టాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డి మాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఖానా పూర్ శ్రీరాంనగర్ రామాలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సత్యపాన సమావేశం నిర్వహిం చారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి గణ పురం రాజేశ్వర్, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్, వీహెచ్‌పీ జిల్లా సహ కార్యదర్శి డి.రాకేష్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది మంత్రరాజం సురేష్‌లు తదితర వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో హిందూ దేవాలయాలపై, హిందువులపై కొంత మంది మతోన్మాదులు దాడులకు పాల్పడు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఈ ఘటనలపై ఇప్పటి వరకు నోరు మెదపకపోవడం సరికాదని మండిపడ్డారు. ఇది కేవలం పిచ్చి వాళ్ల చర్య అంటూ పోలీసులు దాటవేత ధోరణితో కేసులను తప్పుదోవ పట్టిస్తు న్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మత కల్లోహాలు సృష్టించేందుకు హిందువులే లక్ష్యంగా కొన్ని అరాచక శక్తులు ఈ దాడులకు పాల్ప డుతూ కుట్రలు చేస్తున్నాయన్నారు. నిషేధిత కార్యకలాపాలను నడిపేందుకు రాష్ట్రాన్ని ఓ వేదికగా మలుచుకుని కొంతమంది చేస్తున్న కుట్రలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నా యని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హిందూ దేవాలయాలకు రక్షణ కల్పిం చాలన్నారు. దేవాలయాల వద్ద పోలీస్ పికె టింగ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే మరింత నష్టం జరిగి హిందువులు ఇబ్బందులపాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంత మాతృశక్తి సహ సంయోజిక శ్రీవాణి, జెట్టి వెంకటేష్, జోగు రాజేశ్వర్, తాళ్ల భూమేష్, అల్లాడి వెంకటేష్, పడాల ప్రభాకర్, శ్రావణ్, సంకేత్, కృష్ణ, టి. రాజశేఖర్, లోకేష్, చంద్రశేఖర్, మధు, ఉదయ్, వినోద్, ప్రతాప్, సాయి, హర్ష, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరస్థులను కఠినంగా శిక్షించాలి

భైంసా రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : హిందూ దేవాలయాలు ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు ఏఎస్పీ అవినాష్ కుమార్ ఆర్డీ వోకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ముత్యాలమ్మ టెంపుల్‌లో విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శించాలని శని వారం భైంసా పట్టణం ఆర్‌డీవో, ఏఎస్పీ అవినాష్ కుమార్‌కు విపతి త్రపం ఇవ్వడం జరి గింది. దేవాలయాలను ధ్వసం చేసిన దుండ గులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల్‌వార్ వెంకటేష్, పెరుగు నవీన్, శివకుమార్ (మారుతి), డి. రాజేందర్, పి. కాశీనాథ్, యోగేష్ మందని, పోశెట్టి, మల్లేష్, శ్రీకాంత్, గంగాధర్, నరేష్, కళ్యాణ్, గోపి, సంతోష్, గంగాధర్, రంగు శ్రీను, ఎస్. శ్రీను,

అధిక ధరలకు గ్యాస్ సిలిండర్ల విక్రయాలు

● అధికారుల అండదండతో కొనసాగుతున్న దందా ● గ్రామాల్లోనే గ్యాస్ సిలిండర్ స్టాక్ పాయింట్‌లు



కెరమెరి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో గ్యాస్ సిలిం డర్లను అధికధరలకు విక్రయిస్తున్నా రు. మండలంలో విక్రయిస్తున్న గ్యాస్ సిలిండర్లను జైనూరు ఏజెన్సీ నుంచి తీసుకువచ్చి గ్రామాల్లోనే అక్రమంగా స్టాక్‌పాయింట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడినుంచి వాహనాల ద్వారా గ్రామాల్లోని వినియోగదారులకు సప్లై చేస్తున్నారు. ప్రతిసిలిండర్‌పై రూ.50నుంచి రూ.70లు అధికంగా వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ ఏజెన్సీలు వంటగ్యాస్ సిలిండర్‌లను సరఫరా చేస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయమై కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఫిర్యాదులు అందుతు న్నప్పటికీ అధికారులు వంటగ్యాస్ ఏజెన్సీలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎనిమిది కిలోమీటర్ల రేడియస్ పరిధిలోఉన్న వినియోగదారులకు ఉచితంగానే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాల్సి ఉండగా ట్రాన్స్‌పోర్ట్ చార్జీల పేరిట అదనంగా మరో వంద రూపాయలు వసూలు చేస్తున్నారు. గ్యాస్‌ఏజెన్సీలలో పనిచేస్తున్న డెలవరీ బాయ్స్‌కు, గ్యాస్‌ఏజెన్సీల యజమానులు ఎటువంటి జీతాలు చెల్లించకుండా వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవాలని చెప్తున్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రం అధికారులు కంటితుడుపు చర్యలు చేపట్టి గ్యాస్‌ఏజెన్సీ యజమానులకే వత్తాసు పలుకుతున్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గ్యాస్‌ఏజెన్సీలపై ప్రజలు, వినియోగదారులు ఎన్నో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రతినెల మామూళ్ల రూపంలో డబ్బులు తీసుకుంటూ వినియోగదారుల ఫిర్యాదులను చెత్త కుప్పలో పడేస్తున్నారు.

మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాలకు

మరింత వన్నె తీసుకురండి



నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మస్కాపూర్ వీడీసీ బృందం

ఖానాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మరింత వన్నె తీసుకురావాలని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఆ గ్రామ వీడీసీ బృందం కోరింది. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు ఆర్. కిషన్, ఎం. చందన, ఎండీ షఫీ, సిహెచ్. విజయ్ కుమార్, సయ్యద్ ఫరాజ్, జే. లక్ష్మణ్ రావుల బృందాన్ని వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో విద్యాబోధనతో పాటు అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న పాఠశాలకు ప్రభుత్వం కొత్త ఉపాధ్యాయులను కేటాయించడంతో విద్యార్థులకు మరింత లాభం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు అడ్వాల శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, ఉపాధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి జంగ ఎర్రన్న, కోశాధికారి రాచర్ల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, సంధ్యారాణి, దీప్తి, షైక్ ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

న్యాయశాస్త్రంలో డాక్టరేట్ సాధించిన

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి సన్మానం



డాక్టర్ సాజిద్ మెరాజ్‌ను సన్మానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లా నుంచి తొలి సారిగా న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందిన డాక్టర్ సాజిద్‌మేరాజ్‌ను శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు బొకేను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ... సాజిద్ మేరాజ్ న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పొందడం జిల్లాకే గర్వకారణమన్నారు. తెలంగాణ హైకోర్టులో సుమారు 8 సంవత్సరాలు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే తన పీహెచ్‌డీని పూర్తి చేశారన్నారు. టీవీ న్యూస్‌ఛానెల్స్‌లో ఉర్దూ డెస్క్ ఇన్‌చార్జిగా పనిచేశారన్నారు. సాజిద్ ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆయన రచించిన 'స్టేటస్ ఆఫ్ మైనారిటీస్ అండర్ ది కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా' అనే పుస్తకం త్వరలోనే విడులవుతుందని కూచాడి తెలిపారు. కార్యక్రమంలో టీఎస్పీటీఏ, మేవా జిల్లా అధ్యక్షులు షేక్‌షబ్బీర్‌అలీ, అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ సర్ఫరాజ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, అనంతపేట్ ఎంపీటీసీ నేరెళ్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పోయిరా.. బతుకమ్మ పోయిరా..!


తాంసిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కప్పర్లలో..


సిరికొండలో..



తాంసి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పోయిరా బతుకమ్మ.. పోయిరావ మ్మా.. అంటూ బతుకమ్మలకు వీడ్కోలు పలికారు. గత పక్షం రోజుల నుంచి చీకటి పడిందంటే ఎంతో సందడిగా కనిపించిన పల్లెలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇక సైలెంట్ వాతావరణం ప్రారంభం కానుంది. శనివారం మండలంలోని తాంసి, హస్నాపూర్, కప్పర్ల, పున్నారి గ్రామాల్లో బతుక మ్మలను మహిళలు నిమజ్జనం చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ముందుగా బతుకమ్మ వద్దకు చేర్చి మేళా వాయిద్యాలు, బాజా భజంత్రీలు, డీజే పాటల మధ్య వారి వారి గ్రామ సమీపంలో ఉన్న వాగుల్లో నిమజ్జనం చేశారు. శ్రీలక్ష్మీ మహిమలు గౌరమ్మ చిత్రమది తోచునమ్మ గౌరమ్మ.. అంటూ పాటలు పాడారు. మహిళలు, పిల్లలు, యువతులు కోలాటాలు చప్పట్లు వేశారు. ఆయా గ్రామాల్లోని వాగుల వద్ద వీధి లైట్ల ఏర్పాటుతో పాటు బందోబస్తు నిర్వహించారు. అనంతరం వారి వారి ఇళ్లల్లో చేసుకున్న తీపి వంటకాలను కలిసి భోజనం చేశారు.

సిరికొండ: మండల కేంద్రంలో శనివారం మహిళలు బతుకమ్మ వేడు కలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలంకరించారు. మండలంలోని ఆయా ప్రాంతాల్లోని కూడళ్లలో మహిళలు, యువతులు, చిన్నారులు పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక వాగుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేసి, పోయిరా బతుకమ్మా పోయిరావమ్మా.. మళ్లొచ్చే యాడాది మళ్లీ రావమ్మా అంటూ పాటలు పాడుతూ గౌరమ్మను సాగ నంపారు.



ప్రతిభ

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సాయి లోహిత్



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో సాయి లోహిత్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : పువ్వు పుట్టగానే పరిమళిస్తోంది అన్నట్లు.. ఓ బాలుడు చిరుప్రాయం నుంచే అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ అందరితో ప్రశంసలు అందుకుంటున్నాడు. నాలుగున్నర ఏళ్ల ప్రాయంలోనే చక్కటి మేధా శక్తి ప్రదర్శిస్తూ బాల మేధావిగా గుర్తింపు పొందుతున్నాడు. తన ఏకాగ్రతతో ఈ విశ్వంలోని అనేక విషయాలను చెప్పగలుగుతున్నాడు. తన అద్భుత ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడమే కాక గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతో బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ బాల మేధావిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పిట్టలవాడ కాలనీలో నివాసముండే జాల్‌పేట్ రాజు- జాహ్నవి దంపతుల కుమారుడు సాయి లోహిత్ ఈ నాలుగున్నరేళ్ల బాలుడు. పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. లోహిత్ తండ్రి రాజు మాజీ సైనిక ఉద్యోగి అయితే తల్లి జాహ్నవి ఇంటి వద్ద కొడుకు లోహిత్‌తో హోంవర్క్ చేయిస్తూ అనేక విషయాలు చర్చించేది. జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివి వినిపించేది. ఒకసారి విన్న తర్వాత ఏకాగ్రతతో ఉన్న లోహిత్ అడిగిన ఆ విషయాలను తడుముకుండా చెబుతున్నారు. విశ్వంలోని గ్రహాలు, వివిధ దేశాల పేర్లు, పతాకాలు, అబ్రివేషన్స్, ఇంకా నాలెడ్జ్ విషయాలనే కాకుండా ఆధ్యాత్మిక విషయాలను కూడా అడిగిన వెంటనే అలవోకగా చెబుతూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నాడు. దీంతో తన బిడ్డ ఏకాగ్రతను గ్రహించిన అతని తల్లి ఆసక్తిగా పలు విషయాలను నేర్పించారు. వీటన్నింటినీ గుర్తించుకున్న ఆ బాబు ఐదు రోజుల్లోనే అన్నింటినీ అలవోకగా చెప్పాడు. దీంతో ఆ బాలుడి అపార మేధస్సును మొత్తంగా పరిశీలన చేసిన తర్వాత ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అందులో ఈ బాలుడి పేరు నమోదు చేశారు. బాలుడికి గోల్డ్ మెడల్ అందజేశారు.



కుటుంబ సభ్యులతో సాయి లోహిత్

ఎంతో సంతోషంగా ఉంది

- రాజు- జాహ్నవి, బాలుడి తల్లిదండ్రులు

మాది సాధారణ కుటుంబం, సైనికుడిగా ఉద్యోగ విరమణ చేశాను. మా బాబు ఇంతటి మేధస్సు కలిగి ఉన్నందున గర్వపడుతున్నాం. ఆయన చదివినంత చదివిస్తాం. దేశం కోసం ఏదైనా సాధించేలా ప్రోత్సహిస్తాం. అలాగే ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను సృజనాత్మకతను గుర్తించాలి. అప్పుడే అందుకు తగి నట్టుగా సహకారం అందించాలి. అప్పుడే వారు మంచి పౌరులుగా ఎదుగుతారు

స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చు : డీఈవో

లక్ష్మణచాంద, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చునని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి అండర్-14 బాలికల, బాలుర ఖోఖో పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలం


లక్ష్మణచాందలో ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో రవీందర్ రెడ్డి

లోని మునిపెల్లి గ్రామానికి చెందిన సంగెం నవీన కుమారి, లక్ష్మణచాందకు చెందిన కీర్తన, గంగోత్రి, మల్లాపూర్‌కు చెందిన జ్యోత్స్న, బాలుర విభాగంలో లక్ష్మణచాంద గ్రామానికి చెందిన కరణ్, ఎస్కే. తస్వీనర్, చామన్‌పెల్లి గ్రామానికి చెందిన నాగచైతన్యలు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికవ్వగా పలువురు అభినందించారు. అలాగే ఆయా పాఠశాలలకు చెందిన 'అండర్- 14 బాలురు' నిర్మల్ జిల్లా ఖోఖో.. తేజ రవి హైస్కూల్ నిర్మల్, వెంకీ టీజీఎస్ఎస్ఆర్ఎస్ (జేసీ) ముథోల్, నందకిషోర్ రవి హైస్కూల్ నిర్మల్, అక్షిత్ కుమార్ జడ్పీహెచ్ఎస్ ఆష్ట, అశ్విత్ కుమార్ రవి హైస్కూల్ నిర్మల్, సృజన్ జడ్పీహెచ్ఎస్ ఆష్ట, సాయి కిరణ్ రవి హైస్కూల్ నిర్మల్, రుషి వర్ధన్, అరవింద్ జడ్పీహెచ్ఎస్ ఆష్ట, వర్షిత్ జడ్పీహెచ్ఎస్ కడ్తాల్, రాజు జడ్పీహెచ్ఎస్ పొన్కల్, రిశ్వంత్ జడ్పీహెచ్ఎస్ మాదాపూర్, జస్వంత్ జడ్పీహెచ్ఎస్ ముజ్గి, అన్వేష్ జడ్పీహెచ్ఎస్ పాత ఎల్లాపూర్. 'అండర్- 14 బాలికలు' నిర్మల్ జిల్లా ఖోఖో... అంజలి, గంగాసాగర, శ్రీనిధి, దేవిక, అస్విత, నవ్యశ్రీ, వైష్ణవి (జడ్పీహెచ్ఎస్ ఆష్ట), శ్రీవిద్య, నవీన కుమారి (రవి హైస్కూల్, నిర్మల్), కీర్తన జడ్పీహెచ్ఎస్ లక్ష్మణచాంద, అలేఖ్య జడ్పీహెచ్ఎస్ పొన్కల్, వర్షిత జడ్పీహెచ్ఎస్ ముజ్గి, శ్రీనిత్య జడ్పీహెచ్ఎస్ కొరిటికల్, మనస్విని జడ్పీహెచ్ఎస్ కడ్తాల్‌లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్. అశోక్ వర్మ, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, తాజా మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, నూతనంగా ఎన్నికైన ఏఎంసీ వైస్ ఛైర్మన్ ఈటల శ్రీనివాస్, వీడీసీ పెద్దలు రాంరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

పంట నమోదులో అవగాహన లోపం

- అడుగడుగునా అధికారులు విఫలం
- ఆందోళనలో రైతులు

కుంటాల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఇందుకు నిదర్శనం గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల పంట నమోదు విషయంలో సక్రమంగా నమోదు చేయకపోవడమే. ఇటీవల మండల కేంద్రం కుంటాలలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామరావు పటేల్ ప్రారంభించారు. దీంతో మండల కేంద్రం కుంటాలతో పాటు ఆయా గ్రామాల రైతులు సోయా పంటను విక్రయించేందుకు సహకార సంఘం అధికారిని సంప్రదించగా రైతు పంట ఆన్‌లైన్‌లో నమోదు లేదని చెప్పడమే నిదర్శనం. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఖరీఫ్ సీజన్‌లో పంటల నమోదు సక్రమంగా చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం దళారుల బెడద నుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు తమ పంటలను ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించలేక పోతున్నారు. అంతేగాకుండా వ్యవసాయాధికారులు రైతుల మేలు కోసం ప్రతీసారి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రైతులకు సమాచారం ఇవ్వకపోవడం మూలంగా చాలా మంది రైతులు అవగాహన కార్యక్రమంలో పాల్గొనకపోవడం, పంటల సాగు విధానంపై అవగాహనలేక అధిక మోతాదులో క్రిమిసంహారక మందులు వాడి నష్టపోతున్నారు. ఇందుకు నిదర్శనం శనివారం మండల కేంద్రం కుంటాలలో కౌలు రైతు గాజుల గోపి పంట చేనులో రబీ సీజన్‌లో మొక్కజొన్న సాగు చేస్తే యూరియా వాడకంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రైతులకు సమాచారం అందించకపోవడమే. ఈ విషయమై ఏడీఏ అంజి ప్రసాద్‌ను వివరణ కోరగా తమ కార్యక్రమం తాము నిర్వహించుకున్నాం. మీకు సమాచారం ఇవ్వడం మాకేంటి అని బదులిచ్చి తన పనైపోయిందనిపించారు.


కుంటాలలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నరైతులు

పని చేయని నిఘా నేత్రాలు

- పలు గ్రామాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాట్లు
- కానరాని పర్యవేక్షణ
- మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారిన వైనం

నేరడిగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమని నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు చెబున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అనంతరం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో నేరాలను అదుపు చేయాలని ఆదిలాబాద్ ఎస్పీ తీసుకున్న నిర్ణయంతో నేరడిగొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలపై నిర్వహణ కరువడడంతో చాలా చోట్ల సీసీ కెమెరాలు పని చేయడం లేదు. పలుచోట్ల నిఘా నేత్రాలు నేల చూపులు చూస్తున్నా సరి చేసే నాథుడే కరువయ్యాడని పలువురు వాపోతున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు ఇలా..

గతంలో మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రధానంగా జాతీయ రహదారిని కలుపుకుని ప్రధాన చౌరస్తాల్లో కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించి స్థానిక పోలీసు స్టేషన్‌లో సెంట్రల్ మానిటర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. మిగితా గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాలను కలుపుకుని ఒక్కో గ్రామంలో 8కి పైగా కెమెరాలను ఏర్పాటు చేశారు.

దాతల సహకారంతో..

ఇప్పటి వరకు మండలంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు గాను స్థానిక పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీల ద్వారా విరాళాలు సేకరించారు. సీసీ కెమెరాల కోసం విరాళాల సేకరణ, వాటి ఖర్చు, నిర్వహణ కోసం ప్రత్యేకంగా సొసైటీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటిలో ఎన్ని సీసీ కెమెరాలు పని చేస్తున్నాయి. ఎన్ని పని చేయడం లేదని పరిశీలించిన దాఖలాలు లేవు.

నిర్వహణపై నిర్లక్ష్యం..

దాతల సహకారంతో రూ.లక్షలు వెచ్చించి మండలంలోని ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో సగం కంటే ఎక్కువ పని చేయడం లేదు. సీసీ కెమెరాల నిర్వహణకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో టీవీలను, ఆపరేటింగ్‌ను ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ, మరమ్మతుల విషయాలను సంబంధిత పోలీస్ అధికారులు, టెక్నీషియన్స్ పట్టించుకోవడం లేదు. దీంతో కెమెరాలు నిరుపయెగంగా మారాయి.



ఎవరూ పట్టించుకోవడం లేదు

- ఏఎంసీ ఉపాధ్యక్షుడు అడే వసంత్‌రావ్. నేరడిగొండ

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు సేకరించారు. పోలీసు అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. కానీ వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని సీసీ కెమెరాలు పని చేయడం లేదు. విషయాన్ని ఎవరి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామాల్లో ఏ సంఘటనలు చోటు చేసుకున్నా బయట పడని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కెమెరాలు వినియెగంలోకి వచ్చేలా చూడాలి.

ఇక జిల్లాలో నుడా



- సర్కారుకు చేరిన ప్రతిపాదనలు
- అనుమతులు జారీ అయితే కొత్త మాస్టర్ ప్లాన్‌లు
- మూడు సెగ్మెంట్‌లలో మారనున్న పరిస్థితులు
- మారనున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం
- ప్లాట్లు, భవన నిర్మాణ అనుమతులన్నీ ఆ సంస్థ పరిధిలోకే
- సర్కారు అనుమతి జారీ చేస్తే ఇక చర్యలు షురూ

నిర్మల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నుడా (నిర్మల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఏర్పడబోతుంది. నిర్మల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరిట కొత్త ఏర్పడబోయే ఈ సంస్థ నిర్మల్ నియోజకవర్గంతో పాటు ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కట్టుదిట్టం చేయబోతుంది. చెరువులు, వాగులు, కాలువలు, కుంటలు, కందకాలను పరిరక్షిస్తూ ఇక పల్లెలు, పట్టణాలను మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా తీర్చిదిద్దనుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ గత నెల రోజుల నుంచి మూడు నియోజకవర్గాల పరిధిలో పలు వార్డులు, పలు గ్రామాలపై కసరత్తు జరిపి వీటిని నుడా పరిధిలోకి తీసుకువస్తూ ప్రతిపాదనలు రూపొందించింది. దీని కోసం ప్రత్యేకంగా నియమించిన బృందాలు పూర్తిస్థాయిలో కసరత్తులు చేశాయి. మొత్తం మూడు నియోజకవర్గాలను కలిపి 3,598 కిలోమీటర్ల పరిధిని నిర్ధారించింది. అలాగే జనాభాతో పాటు వ్యవసాయ భూములు, నీటి వనరులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లాంటి అంశాలపై కూడా నుడా ముసాయిదాలో ప్రతిపాదించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఇప్పటికే ఈ ప్రతిపాదనలు చేరాయి. ఈ ప్రతిపాదనలకు అనుమతులు లభిస్తే నుడా ఏర్పడనుంది. దీంతో మాస్టర్‌ప్లాన్‌లు కొత్తగా రూపొందనున్నాయి. రోడ్లను విస్తరించి కనెక్టివిటీ పెంచనున్నారు. అలాగే నిధులు కూడా పెద్ద ఎత్తున సమకూరనున్నాయి. కేంద్రనిధులు సైతం నుడాకు మంజూరుకానున్నాయి. అనధికారికంగా లే అవుట్లు గానీ ఇతర ఎలాంటి నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉండదు. రియల్ ఎస్టేట్ వేగంగా అభివృద్ధి చెందుతుందని నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాలు సైతం అభివృద్ధి చెందుతాయని ఆ ప్రతిపాదనలో వివరించారు. పెట్టుబడులు సైతం పెరుగుతాయని వివరిస్తున్నారు. కాగా నిర్మల్ పట్టణంలో ఆరు వార్డులను, నర్సాపూర్ మండలంలో 20 గ్రామాలు, దిలావర్‌పూర్ మండలంలో 19 గ్రామాలు, సారంగాపూర్ మండలంలో 27 గ్రామాలు, నిర్మల్ రూరల్ మండలంలో 25 గ్రామాలు, సోన్ మండలంలో 16 గ్రామాలు, లక్ష్మణచాంద మండలంలో 19 గ్రామాలు, అలాగే మామడ, పెంబి, ఖానాపూర్, కడెం పెద్దూర్, దస్తూరాబాద్, కుభీర్, ముథోల్, భైంసా, లోకేశ్వరం, కుంటాల మండలాల్లోని పలు గ్రామాలను నుడా పరిధిలోకి తీసుకువచ్చే విధంగా ప్రతిపాదనలు రూపొందించారు. అయితే నుడా ఏర్పాటుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరించే అవకాశాలుంటాయని అధికారులు చెబుతున్నారు.

రియల్ ఎస్టేట్‌కు ఊతం

కాగా ఇప్పటి వరకు జిల్లాలో అన్ని చోట్ల అక్రమలే అవుట్‌లు కుప్పలు తెప్పలుగా ఏర్పడ్డాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లను ఏర్పాటు చేసి అందులోని ప్లాట్లను అమాయకులకు అడ్డగోలుగా విక్రయిస్తున్నారు. దీంతో రోడ్లు, మురుగు కాలువల సమస్య ఏర్పడుతోంది. దీంతో పాటు చెరువులు, కాలువల పక్కనే లే అవుట్‌లు వేస్తుండడంతో కాలనీలన్నీ ముంపునకు గురవుతున్నాయి. నుడా ఏర్పాటుతో ఇక ఎక్కడ కూడా అక్రమలే అవుట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉండదని అంటున్నారు. తప్పనిసరిగా నుడా అనుమతి ఉన్న వాటికే నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు లభిస్తాయని లేనట్లయితే నిర్మాణాల అనుమతులు లభించవని చెబుతున్నారు.

మారనున్న పల్లె, పట్టణ రూపురేఖలు

నుడా ఏర్పాటైతే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు సైతం పెద్ద మొత్తంలో మంజూరవుతాయి. దీంతో నుడా పరిధిలో చేరిన పట్టణాలు, గ్రామాల రూపురేఖలు మారుతాయని అంటున్నారు. పెద్దమొత్తంలో నిధులు సమకూరనున్నందున రోడ్లు, డ్రైనేజీలు అలాగే విద్యుద్దీపాల ఏర్పాటు తాగునీటి సౌకర్యాలు ప్రణాళిక బద్ధంగా కాలనీల నిర్మాణాలు, అనుమతులతో కూడిన రియల్ ఎస్టేట్ వెంచర్‌లు లాంటివి ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి గానీ నిర్మాణాలు చేపట్టే వారికి గానీ ఇక నుంచి ఎలాంటి ఆటంకాలు ఎదురుకావని చెబుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో కూడా కొంతమంది ఇష్టానుసారంగా అక్రమ లే అవుట్‌లను ఏర్పాటు చేసి ప్లాట్లను అమాయకులకు అంటగడుతున్నటువంటి వ్యవహారాలు ఇక ముందు సాగబోవంటున్నారు. మొత్తానికి నుడాతో పల్లె, పట్టణాల రూపురేఖలు మారబోనున్నాయంటున్నారు.

చెరువులకు రక్షణగా..

ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా చాలా చోట్ల చెరువుల రూపురేఖలు కనుమరుగయ్యాయన్న ఫిర్యాదులున్నాయి. అలాగే కందకాలు, కాలువలను సైతం కబ్జాదారులు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్‌లను ఏర్పాటు చేశారు. చెరువుల పక్కనే ఉన్న సర్వేనంబర్‌లతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములను సైతం కబ్జా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నుడా ఏర్పాటుతో ఇక నుంచి ఇలాంటి అక్రమ వ్యవహారాలకు చెక్ పడనుందని అంటున్నారు. చెరువులకు సంబంధించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో ఎలాంటి నిర్మాణాలు జరగబోవంటున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల నిర్ధారణ జరగనుందని చెబుతున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న భూములను నిషేధిత జాబితాలో చేర్చనున్నారు. ఆ భూములకు ఇక ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు జరిగే అవకాశం ఉండదని చెబుతున్నారు. అలాగే ఇప్పటికే ఆక్రమణకు గురైన చెరువు భూములు, బఫర్ జోన్‌లో ఉన్న భూములకు సైతం రక్షణ కల్పించనున్నారు. దీనికి సంబంధించి ఇరిగేషన్ అధికారులు చెరువుల విస్తీర్ణాలను ఇప్పటికే నిర్ధారించి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను గుర్తించారు. దీనికి సంబంధించి సర్వేనంబర్‌లను సైతం సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారులకు అందించారు. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్‌లలో ఉన్న సర్వేనంబర్‌ల భూములకు ఇక నుంచి రిజిస్ట్రేషన్‌లు జరిగే అవకాశం ఉండదు. అలాగే ఈ సర్వేనంబర్ భూముల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగబోవంటున్నారు. మొత్తానికి నుడా ప్రతిపాదనలకు సర్కారు ఆమోదం లభిస్తే జిల్లాలోని నిర్మల్ నియోజకవర్గంతో పాటు ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల్లో మెరుగైన మౌలిక సౌకర్యాలు ఏర్పడనున్నాయంటున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ఆన్‌లైన్‌ను త్వరగా పూర్తి చేయాలి

● జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

ఖానాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఎల్‌ఆర్‌ఎస్ ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తనపల్లి గ్రామంలో నిర్వహించిన ఎల్‌ఆర్‌ఎస్ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం విశ్వకర్మ వివిధ వృత్తుల లబ్ధిదారుల ఎంపికపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ నెలాఖరులోపు ఇంటి పన్నుల వసూలు 50 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇండ్రస్టీస్ మేనేజర్ నరసింహారెడ్డి, డీఎల్‌పీవో రమేష్, స్థానిక ఎంపీడీవో సునీత, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, తదితరులున్నారు.

ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్



ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లను పంపిణీ చేస్తున్న జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు అందించే వైద్య వివరాలను ఆశాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిజిస్టర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయడం వల్ల, లబ్ధిదారుల వివరాలను నమోదు చేయడం వల్ల అవసరమైన సేవలను సమయానుసారం అందించవచ్చునని తెలియజేశారు. అందుకని ఆశా కార్యకర్తలు అందరూ కూడా రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వహణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ సౌమ్య, డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సాయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ యోగా పోటీలకు విద్యార్థుల ఎంపిక

భైంసా రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి జరుగనున్న జాతీయస్థాయి యోగాపోటీలకు ఇలేగాం గ్రామానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో నిర్మల్ జిల్లాలోని భైంసా మండలానికి చెందిన ఇలేగాం గ్రామంలోని నవోదయ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏ. మనస్వి, ఎన్.హెచ్‌బి మధుప్రియ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి జాతీయస్థాయిలో పాల్గొనున్నారు. ఈ విద్యార్థులను భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్, ఆర్‌డీవో అభినందించారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పు రవీందర్, ఉపాధ్యాయులు రాటి పోతన్న, సాయినాథ్, సుధాకర్, కోచ్ గంగాప్రసాద్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం

● ఎమ్మెల్యే రాంరావుపాటిల్



కుభీర్‌లో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కుభీర్, అక్టోబరు 19 : కల్యాణలక్ష్మి పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే రామరావుపాటిల్ అన్నారు. శనివారం మండల కేంద్రం కుభీర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. 120 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం రూ. 4.5కోట్ల ఐటీడీఏ నిధులతో కుభీర్ నుంచి బెల్‌గాం వరకు రోడ్డు పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి పాటుపడుతున్నామని దశల వారిగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సోము, ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్, నాయకులు వడ్నం నాగేశ్వర్, ప్యాట లక్ష్మణ్, గులాబ్‌నాయక్, కందూర్ చిన్నసాయినాథ్, నాగేందర్, కనకయ్య, నర్సప్ప, వసంత్‌రావు, తదితరులున్నారు.

భైంసా పట్టణంలో..

భైంసా రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : భైంసా పట్టణంలో 297 కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు. పేదింటి యువతకు వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల మోర్చా అధ్యక్షురాలు, సుష్మ, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మాజీ ఎంపీపీ, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు శనివారం దేవరకోట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నూతన చైర్మన్ కొండా శ్రీనివాస్ ఆయనను ఈ సందర్భంగా సన్మానించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, ఏఎంసీ చైర్మన్ భీమ్‌రెడ్డి, నాయకులు ఆయన వెంట ఉన్నారు.

సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి

కుంటాల, అక్టోబర్, 19 : (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లోని ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సైలు దేవురావు, రాందాస్ సూచించారు. శనివారం మండలంలోని వెంకూర్ శివారులో ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు సమాచారం ఇవ్వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై రాందాస్

ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

● కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్టచర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ప్రసూతి మరణాలకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనత, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన వారికి ఐరన్, కాల్షియం మాత్రలు అందించాలన్నారు. పోషకాహారం పట్ల గర్భిణీల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ టీచర్లతో గర్భిణీలకు మానసిక ఆరోగ్యంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ కేసులు ఉన్న గర్భిణీలను గుర్తించి అవసరమైన చికిత్సలను అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆసుపత్రుల వద్ద కట్టుదిట్టమైన భద్రతలను కొనసాగించాలన్నారు. ఆసుపత్రిలోని సీసీ కెమెరా నిఘాలో పర్యవేక్షించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిరంతరం నియంత్రణ చర్యలు కొనసాగించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన డెంగ్యూ, ఇతర విష జ్వరాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనా సేవలందించాలి

● ట్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్ గోవర్ధన్



ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తున్న వైస్‌చాన్సలర్ గోవర్ధన్



బాసర అమ్మవారి దర్శనం చేసుకుంటున్న వైస్ చాన్సలర్ గోవర్ధన్

బాసర, అక్టోబర్, 19 : (ఆంధ్రజ్యోతి) : బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్ శనివారం వరుస సమావేశాలు నిర్వహించారు. పరిపాలన భవనం కాన్ఫరెన్స్ హాల్‌లో వైస్ చాన్సలర్ అధ్యక్షతన 13 విభాగాలకు చెందిన ఇన్‌చార్జీ అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ప్రతి విభాగం అధికారుల నుండి నివేదికలు తెప్పించుకొని చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన చర్యల గురించి దిశా నిర్దేశం చేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు సంబంధించి విస్తృతంగా చర్చించారు. అధ్యాపకులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ సాంకేతిక పోటీ ప్రపంచంలో సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి ఒక్క అధ్యాపకుడు ఒక అంబాసిడర్‌గా తమ విధులను నిర్వహించి యూనివర్సిటీ ఖ్యాతిని పెంచాల్సిన బాధ్యత ఉందని అన్నారు. సెల్ఫ్‌సోషల్ రెస్పాన్సిబిలిటీ అనే నినాదాన్ని విద్యార్థులలో తీసుకెళ్లాలని సూచించారు. ఆన్‌లైన్‌లో కౌన్సిలింగ్ సర్వేను నిర్వహించేందుకు తగిన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని కౌన్సిలింగ్ విభాగాన్ని ఆదేశించారు. క్యాంపస్ హెల్త్ సెంటర్ సమగ్ర నివేదిక ఆధారంగా తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రస్తావించారు. ప్రతివిభాగంలో ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తేనే ట్రిపుల్ ఐటీ అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రణధీర్, అసోసియేట్ డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, పీఆర్‌ఓ, ఉద్యోగులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనం

నూతనంగా అధికార బాధ్యతలు స్వీకరించిన వైస్ చాన్సలర్ గోవర్ధన్ శనివారం బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు సాదర స్వాగతం పలికిపూజలు జరిపించారు.

సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : లైక్వాండో పోటీల సమాచారం అందించకపోవడంపై జాతీయ క్రీడాకారుడు ధ్యాయత్ అక్షయ్ కలెక్టర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. ఎస్‌జీఎఫ్ కేవలం కరాటే అసోసియేషన్‌కు మాత్రమే సమాచారం ఇచ్చి నిర్వహించడం సరికాదన్నారు.

ఐఎఫ్‌టీయూ విలీనసభ పోస్టర్ విడుదల

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీనసభ పోస్టర్‌ను శనివారం సోఫీనగర్‌లో విడుదల చేశారు. రాష్ట్ర కార్యదర్శి కే. రాజన్న మాట్లాడుతూ... ఈ నెల 20న సుందరయ్య భవన్ హైదరాబాద్‌లో విలీనసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారతదేశంలో ఉండే కార్మికవర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమ నిర్మాణానికి ఐఎఫ్‌టీయూను విలీనం చేస్తున్నామని ఈ సభను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. గంగామణి, లక్ష్మీ, విజయ, కవిత పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నిర్మాణాలు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ శనివారం పట్టణంలోని సోఫీనగర్, ఇందిరమ్మ కాలనీలో నూతనంగా చేపట్టిన మురికి నాళాల పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి పనులు చేపడతామని ఆయన తెలిపారు.

గిరిజన నిరుద్యోగ యువతకు శిక్షణ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలో ఐటీఐ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు పీవో కుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కిర్బీ పీట్స్ కంపెనీ ఒక సంవత్సరం శిక్షణతో పాటు 14,000ల స్టైపండ్ ఇవ్వనుందన్నారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చదివి 20 ఏళ్లలోపు గిరిజన యువత శిక్షణకు అర్హులని తెలిపారు. వివరాలకు 9493535052, 9666748105 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

22న సంచార జాతుల ఉన్నతి సమావేశం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 22న ఉదయం 11 గంటలకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యాలయంలో సంచార జాతుల ఉన్నతి సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు బీసీ వెల్ఫేర్ అధికారి డి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని సంచార జాతుల సంక్షేమ సంఘాల అధ్యక్ష, ఉప అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొనాలని కోరారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

నర్సాపూర్(జి), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చాక్‌పల్లి గ్రామ ఎర్రకుంట చెరువులో వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చాక్‌పల్లి గ్రామానికి చెందిన ముస్కు లస్మవ్వ(80) చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉంది.

బస్‌స్టాప్ కోసం స్థలం ఏర్పాటు



సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులను కుస్లీ కూడలి వద్ద నిలపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం గ్రామస్థులు పంచాయతీ కార్యాలయంలో పలు తీర్మానాలు చేశారు. వెంటనే బస్ స్టాప్ కొరకు స్థలాన్ని కేటాయించారు. గ్రామస్థులందరూ ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ కుర్చీలను, బల్లలను ఏర్పాటు చేశారు.